మనం ఎప్పుడూ వినని 'పరువు హత్యలు' ఇపుడు మన పల్లెలకు కూడా చేరి, మృగత్వాన్ని తట్టి లేపుతున్నాయి. పండితుల "ప్రవచనాల" రూపంలో అగ్రవర్ణ ఆధిపత్య పురాణ భావజాలం తీపివిషమై జనం మెదళ్ళలో నిండుతోంది.

'ఇలాంటి వాటిని అడ్డుకోవటం మాపని కాదు' అనుకొంటున్న ప్రభుత్వాలు, యజ్ఞయాగాదుల నిర్వహణ, స్వాముల పాదసేవలలో మునిగితేలుతూ దేవుళ్ళ సంక్షేమమే లక్ష్యంగా వేలకోట్ల ప్రజాధనాన్ని గుళ్ళకు ధారబోస్తున్నాయి. ఇలాంటి వాటిని "ఎందుకు" అని ప్రశ్నించే ప్రజాస్వామికహక్కు కూడా ఇపుడు ఒక నేరంగా భావించబడే దుస్థితి వచ్చింది. పశువుల సంరక్షణపై వున్నంత శ్రద్ధ ప్రజాసంక్షేమంపై కనపడటంలేదు. ఒక్క మాటలో చెప్పాలంటే, ఇపుడు దేశమంతా కనిపించని సంకెళ్ళతో బంధింపబడుతున్న మత భావదాస్యపు కారాగృహం.

ఈ భావదాస్యం నుండి బయట పడటానికి మానవవాదం (హ్యూమనిజం) మార్గం చూపుతుంది. మనకు తెలియని అలౌకిక శక్తులేవీ మన జీవితాన్ని మార్చలేవని, మన ప్రయత్నాలతోనే మంచికుటుంబం, మంచి సమాజం, మానవ సంక్షేమం సాధ్యమవుతాయని మానవవాదం చెపుతుంది. ప్రతి అంశం కార్యకారణ సంబంధంతోనే వుందని, వైజ్ఞానిక పరిశీలనా ధోరణి అలవర్చుకుంటే మన సమస్యలను మనమే పరిష్కరించుకోగలమని మానవవాదులు భావిస్తారు. భారత్ రాజ్యాంగంలోని ఆర్టికల్ కూడా మానవవాదాన్ని అనుసరించటం ప్రతి భారతీయుని కర్తవ్యమని స్పష్టం చేసింది. అటువంటి మానవవాదాన్ని ప్రజలకు ప్రబోధించటానికే మా.వి.వే. ప్రతినెలా "స్వేచ్ఛాలోచన" పత్రికను తెస్తోంది.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 4 రాష్ట్ర మహాసభలను తెలంగాణాలోని వివిధ ప్రాంతాల్లో జరుపుకొన్న మా.వి.వే., తెలంగాణా రాష్ట్రం ఏర్పడ్డాక, హైదరాబాద్, కోదాడలలో రెండు మహాసభలను విజయవంతం గావించుకొని, రెండేళ్ళ తర్వాత, ప్రజా చైతన్యానికి నెలవైన హుజురాబాద్ వేదికగా ఇపుడు 3వ మహాసభలకు సిద్ధపడింది. ఈ సభలలో తెలంగాణా నలుమూలలనుంచే గాక, ఇతర రాష్ట్రాల నుంచి కూడా వందలాదిమంది సామాజిక ఉద్యమకారులు తరలి వస్తున్నారు. భావసారూప్యతగల సంఘాల నాయకులూ అతిథులుగా పాల్గొంటున్నారు. ప్రస్తుత దేశ పరిస్థితులపైన, ప్రజాసంక్షేమానికి చేపట్టాల్సిన కార్యాచరణపైన చర్చించనున్నారు. ఈ మహత్తర కార్యక్రమంలో పాల్గొనమని మిమ్మల్ని సాదరంగా ఆహ్వానిస్తున్నాం. మహాసభల నిర్వహణకు ఆర్థికంగా, హార్దికంగా సహకరించవలసినదిగా కోరుతున్నాం.

**- మహాసభల ఆహ్వాన సంఘం**

## ఆహ్వాన సంఘం

ఆవునూరి సమ్మయ్య, చైర్మన్, *T.JAC*, నాంపల్లి సమ్మయ్య, ప్రిన్సిపాల్ (రిటైర్డ్ ), పలకల ఈశ్వర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు, డి.టి.ఎఫ్., వంగల హన్మంత్ గౌడ్, వైస్ చైర్మన్, *T.JAC*, వేల్పుల రత్నం, కన్వీనర్, *T.JAC*, ఇమ్మడి సంపత్ కుమార్, దళిత హక్కుల రచయిత, ముక్క ఐలయ్య, మానవ హక్కుల వేదిక, ముక్కెర రాజు, న్యాయవాది, రవిశంకర్ శుక్లా, సాహితీ వేదిక, గొర్రె చిరంజీవి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, టి.టి.సి., స్వేరోస్, శివ యాదవ్ సింగ్, డివిజన్ కార్య దర్శి, టి.ఎం.యు., సాదుల రవీందర్ బాబు, అధ్యక్షుడు, వాకర్స్ అసోసియేషన్, కొత్తూరి రమేష్, అధ్యక్షుడు, సేవ్ ఇండియన్ కాన్సిట్యూషన్, మారేపల్లి సంజీవరావు, టి.ఎస్.ఎస్.పి.డి.సి.ఎల్, ఇమ్మడి బాబు, డి.ఎం.హెచ్.ఒ., ఇల్లందుల సమ్మయ్య, పోస్ట్ మాస్టర్, పాక సతీష్, దళిత్ లీడర్, వేల్పుల ప్రభాకర్, దళిత్ లీడర్, మోర్ సతీష్, స్వేరోస్, తునికి సమ్మయ్య, వార్డ్ మెంబర్ & దళిత్ సంఘం, తాళ్ళపెల్లి అమరేందర్, ఎం.ఆర్.పి., ఇమ్మడి కొమరయ్య, అంబేద్కర్ యువజన సంఘం, కె.రాజేందర్, మానవ వికాస వేదిక

**ఇతర వివరాలకు సంప్రదించండి :**

**ఆర్. బుచ్చయ్య (సెల్: 9676614654, 9490401531), నాస్తిక్ వెంకన్న (సెల్: 8096921749, 7989682901)**